నమస్తే తెలంగాణ
నిజామాబాద్, గురువారం 22 ఫిబ్రవరి 2024
THURSDAY, FEBRUARY 22, 2024

హాల్ టికెట్ల విడుదల

డిచ్‌పల్లి, ఫిబ్రవరి 21 : సీవోఈ మొదటి ప్రవేశపరీక్షలో క్వాలిఫై అయిన అభ్యర్థులకు సంబంధించిన 2వ లెవల్‌కు హాల్‌టికెట్లను విడుదల చేసినట్లు జిల్లా కో–ఆర్డినేటర్ సంగీత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 25న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు డిస్క్రిప్టివ్ పద్ధతిలో పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. www.tswreis.c.in వెబ్‌సైట్ నుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని, గంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.

టీయూ పీజీ ఇంటిగ్రేటెడ్ పరీక్షలు ప్రారంభం

డిచ్‌పల్లి, ఫిబ్రవరి 21 : టీయూ అనుబంధ కళాశాలల్లో పీజీ మొదటి సెమిస్టర్ (ఎంఏ/ ఎంకాం/ ఎంఎస్‌డబ్ల్యూ/ ఎంఎస్సీ/ ఎంబీఏ/ ఎంసీఏ), ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్సుల (ఏపీఈ/ఐపీసీహెచ్/ఐఎంబీఏ) 7వ సెమిస్టర్ పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. రిజిస్ట్రార్ యాదగిరి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసి చేశారు. పరీక్షకు 1,911 మంది విద్యార్థులకు 1820 మంది విద్యార్థులు హాజరయ్యారని ఆడిట్ సెల్ డైరెక్టర్ ఘంట చంద్రశేఖర్ తెలిపారు. రిజిస్ట్రార్ వెంట ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆరతి, పరీక్షల నియంత్రణాధికారిణి అరుణ ఉన్నారు.

కోటగిరి కళాశాలలో ‘ఫేర్‌వెల్’

కోటగిరి, ఫిబ్రవరి 21 : కోటగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫేర్‌వెల్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఐఈవో రఘురాజ్ హాజరై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. విద్యార్థినులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం మార్చి 31న ఉద్యోగ విరమణ చేయనున్న డీఐఈవో రఘురాజ్‌ను ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ అనిల్‌కుమార్, అధ్యాపకులు సన్మానించారు.

మార్చి నెలాఖరులోగా ఇంటి పన్ను వసూలు చేయాలి

సారంగాపూర్, ఫిబ్రవరి 21 : మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో మార్చి నెలాఖరులోగా వంద శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని ఎంపీడీవో మల్లేశ్ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ధర్మారం(ఎం), మల్లారంలో ఆయన బుధవారం పర్యటించారు. ధర్మారంలో కార్యదర్శి కార్తీకతో కలిసి ఇంటింటికీ వెళ్లి పన్ను వసూలు ప్రక్రియను పర్యవేక్షించారు. అనంతరం జీపీ రికార్డులు, నర్సరీలను పరిశీలించారు. ఈజీఎస్ ఏపీవో పద్మ, కార్యదర్శులు ప్రశాంత్, కార్తీక ఉన్నారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-II, Dist. Nizamabad** agreed to accord Loan to Borrower: **Lochar Sunil** S/o Lochar Ganga Prasad, Age 28 Yrs, Occ:Business, R/o H.No.4-51/1, Issapally (V) Armoor (M), Nizamabad (Dist) mortgage of the schedule referred property of **Lochar Ganga Prasad** S/o Late Narayana. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF THE PROPERTY

The Existing RCC Roofed House with Open Place bearing G.P No.1-3/11 situated at Perkit Village of Armoor Mandal, Nizamabad District, within the limits of Municipality Armoor, under the jurisdiction of Regn. Sub Dist Armoor and Regn.Dist Nizamabad [Subject matter of the Regd.Gift (Settlement) Deed Doct No.5419/2021 Dt.20.07.2021 SRO Armoor]. **Total Area 29.16 Sq. Yds equal to 24.38 Sq.Mtrs.RCC Roofed Plinth area 262.50 Sq.Fts**

AS BOUNDED BY: North : House of P.Narayana, **South:** House of L.Kiran, **East :** Open land of Others, **West :** Perkit to Armoor Road.

Sd/- R.JAGADISHWER RAO, Advocate
H.No.6-2-67, Subhash Nagar, Nizamabad.
Cell: 9848094409

గైని గుట్టల బసవేశ్వరాలయంలో చోరీ

రుద్రూర్, ఫిబ్రవరి 21 : మండలంలోని సులేమాన్‌నగర్‌లో ఉన్న గైని గుట్టల బసవేశ్వరాలయంలో మంగళవారం రాత్రి చోరీ జరిగింది. ఆలయ పూజారి పరమేశ్ మహరాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం తెల్లవారుజామున 5 గంటలకు ఆలయానికి పూజారి వెళ్లగా.. గేటు, హుండీ తాళాలు పగులగొట్టి ఉన్నాయి. చోరీ జరిగినట్లు తెలుసుకొని ఆలయ కమిటీ సభ్యులు, పోలీసులకు సమాచారం అందించాడు. ఎస్సై మహేందర్ ఘటనాస్థలానికి చేరుకొని వివరాలను సేకరించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-II, Dist. Nizamabad** ,agreed to accord Loan to **Mohammed Abdul Majeed** S/o Mohammed Abdul Hafeez, Aged 26 Yrs Occ:Business, R/o H.No.12-1-52, Sanath Nagar, NRI Colony, Nizamabad (Borrower / Property holder) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be "Waived and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF THE PROPERTY

The Open Plot No. 42, bearing Municipal No.6-26-527 & 520, (Assessment No.104013273), lies in Sy No.2923 of Nizamabad shivar, situated in ward No.12, Block No.1, as per new revision comes under ward No.6, Block No.26 at Nizam Colony, Arsapally (near Railway Line), Nizamabad admeasuring 88.88 Sq.Yds or 74.31 Sq.Mtrs within the lmits of Municipal Corporation, Nizamabad under the jurisdiction of Regn. Sub Dist Nizamabad and Regn.Dist Nizamabad [Subject matter of the Regd.Sale Deed Document No.816/2024 Dt.24.01.2024 SRO Nizamabad]

As bounded by : North: Plot No.43, **South :**Plot No.33 ,**East :** Plot No.44,**West :** 15-0" wide Road

Sd/- R.JAGADISHWER RAO, Advocate
H.No.6-2-67, Subhash Nagar, Nizamabad.
Cell: 9848094409

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Armoor Branch, Dist. Nizamabad** agreed to accord Loan to **Borrower: Khandoba Anuradha** W/o Khandoba Savin, Occ: Business, R/o H.No.1-13-3, Near Laxmi Narayana Mandiram, Armoor town and Mandal, Nizamabad (Dist) on mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be "Waived and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE PROPERTY

The Existing C.T.Roofed and G.I.Roofed House bearing Municipal Door No.1-13-3 (Assessment No.1126000019) admeasuring total site area 1986.03 Sq.fts equal to 220.67 Sq. Yds or 184.57 Sq.Mtrs, out of which C.T.Roofed built up area 645.00 Sq.fts and G.1.Sheet Roofed built up area 939.85 Sq.fts situated at Armoor Town and Mandal, Nizamabad District, within the limits of Municipality, Armoor, under the registration of Regn Sub Dist Armoor and Dist.Regn.Nizamabad (Subject matter to the Regd.Gift (Settlement) deed Doct No.5873/2023 Dtd.14.09.2023)

Bounded as below:North: House of Bhogam Ramchander, Others Open place and House of Jugga Bapu Saw,**South:** House of Bachawala Mohan, House of Shri Sivasa Kamalaji and house of Shri Sivasa Dathadri,**East:** Lane, House of Jugga Bapu Saw, and House of Shri Sivasa Dathadri,**West:** Lane & Own Dranage, House of Bhogam Ramchander and House of Bachawala Mohan

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhash Nagar, Nizamabad. Cell: 9848094409

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED

★ హైదరాబాద్‌లో అర్జెంటుగా కొండాపూర్‌కి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం, భోజనం, వసతి కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-313897-AII

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కన్నుల పండువగా సీతారాముల కల్యాణం

సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు, పాల్గొన్న భక్తులు

డిచ్‌పల్లి, ఫిబ్రవరి 21 : డిచ్‌పల్లి ఖిల్లా రామాలయంలో శ్రీసీతారామ చంద్రస్వామి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. మాఘశుద్ధ ద్వాదశి రోజున స్వామి వారి కల్యాణాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నదని పూజారులు తెలిపారు. స్వామివారికి పట్టువస్త్రాలు, తాళిబొట్టును ఆలయ ధర్మకర్త గజవాడ రాందాస్‌గుప్తా దంపతులు సమర్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారి కల్యాణాన్ని తిలకించారు. సాయంత్రం హోమం, బలిహరణం, అశ్వసేవలను నిర్వహించారు. ప్రధాన అర్చకుడు సుమిత్ శర్మ దేశ్‌పాండే ఆధ్వర్యంలో కార్యక్రమాలు కొనసాగాయి. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జంగం శాంతయ్య, తాజా మాజీ సర్పంచ్ గడ్డం రాధాకృష్ణారెడ్డి, విండో మాజీ చైర్మన్ గజవాడ జైపాల్, వీడీసీ కోశాధికారి తోట చిన్నసాయిలు, వారాల సాయిలు, అలయ కమిటీ సభ్యులు గడ్డం నర్సారెడ్డి, సున్నం పోశెట్టి, సూర మాధురి, ఆసది జితేందర్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ మహేందర్‌రెడ్డి, దువ్వ నర్సింహులు పాల్గొన్నారు.

విద్యార్థికి ఆర్థిక సహాయం

చెక్కును అందజేస్తున్న ఎగ్జిబిషన్ సొసైటీ ప్రతినిధులు

సుభాష్‌నగర్, ఫిబ్రవరి 21 : వైద్య విద్యార్థిని నమితకు ఎగ్జిబిషన్ సొసైటీ ప్రతినిధులు రూ. 30 వేల ఆర్థిక సహాయాన్ని బుధవారం అందజేశారు. గీతాభవనంలోని సొసైటీ కార్యాలయంలో సొసైటీ ప్రధానకార్యదర్శి బంటు రాజేశ్వర్ విద్యార్థినికి చెక్కును అందజేశారు. కాలేజీ ఫీజు కోసం చెక్కును అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు నర్సింహులు, లక్కంరెడ్డి, భక్తవత్సలం తదితరులు పాల్గొన్నారు.

కారులో మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

వినాయక్‌నగర్, ఫిబ్రవరి 21 : కారులో మద్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ బుధవారం పట్టుకున్నది. ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ స్వప్న తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్ర నుంచి నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ (ఎన్‌డీపీఎల్)ను నిజామాబాద్‌కు తరలిస్తున్న తాడ్‌బిలోలికి చెందిన గురడి మహిపాల్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. అతడి నుంచి 2 లీటర్ల చొప్పున ఉన్న 8 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని, నిందితుడితోపాటు కారును బోధన్ ఎక్సైజ్‌స్టేషన్‌లో అప్పగించినట్లు తెలిపారు.

ఘనంగా జగదాంబ ఆలయ వార్షికోత్సవం

పూజల్లో పాల్గొన్న తండా వాసులు

ఇందల్వాయి, ఫిబ్రవరి 21 : మండలంలోని గన్నారం గ్రామానికి సమీపంలో ఎత్తుతండాలో ఉన్న జగదాంబ మాత ఆలయ 13వ వార్షికోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఆలయ ఆవరణలో ధ్వజస్తంభాన్ని ఏర్పాటు చేశారు. పూజారి కిషన్‌నాయక్, వీర పండితుడు గోపి ఆధ్వర్యంలో తండా వాసులు పూజలు చేశారు. అనంతరం ఆలయంలో యజ్ఞం, అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

ఏఆర్ కానిస్టేబుళ్లకు శిక్షణ ప్రారంభం

కార్యక్రమంలో మాట్లాడుతున్న కామారెడ్డి ఎస్పీ సింధూశర్మ

డిచ్‌పల్లి, ఫిబ్రవరి 21 : డిచ్‌పల్లిలోని రాష్ట్ర ప్రత్యేక పోలీస్ ఏడో బెటాలియన్‌లో కమాండెంట్ రాంప్రకాశ్ ఆధ్వర్యంలో ఎస్‌సీటీపీసీఎస్(ఏఆర్) –సైబరాబాద్ 2024 బ్యాచ్ కానిస్టేబుళ్లకు 9 నెలల బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్ బుధవారం ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కామారెడ్డి ఎస్పీ సింధూశర్మ హాజరై మాట్లాడారు. ఏడో బెటాలియన్‌ను 2002లో ట్రైనింగ్ సెంటర్‌గా గుర్తించారని, ఇప్పటివరకు ఇక్కడ 12 బ్యాచ్‌లు శిక్షణ పొందాయని తెలిపారు. 13వ బ్యాచ్‌లో సైబరాబాద్ ఏఆర్ పోలీస్ విభాగానికి చెందిన 278 ఎస్‌సీటీపీసీఎస్‌లు శిక్షణ పొందుతున్నట్లు తెలిపారు. అసిస్టెంట్ కమాండెంట్ భాస్కర్‌రావు పర్యవేక్షణలో 36 మంది శిక్షకులు వీరికి శిక్షణ ఇస్తారని చెప్పారు. అసిస్టెంట్ కమాండెంట్ ఆంజనేయరెడ్డి, ఏవో హంసరాణి, యూఎంవో అనుపమ, ఆర్ఐలు వెంకటేశ్వర్లు, నరేశ్, ఆర్ఎస్సైలు, మినిస్టీరియల్, ఎస్‌సీటీపీసీలు పాల్గొన్నారు.

ఎస్‌బీఐ, ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ భవనం ప్రారంభం

కుట్టుమిషన్లు అందజేస్తున్న ఎస్‌బీఐ, ఎస్సీ, ఎస్టీ సంఘం ప్రతినిధులు

ఖలీల్‌వాడి, ఫిబ్రవరి 21 : నగరంలో ఎస్‌బీఐ, ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ భవనాన్ని ఎస్‌బీఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ సూర్యకాంత్ బుధవారం ప్రారంభించారు. రూరల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అన్ ఎంప్లాయిడ్ యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో శిక్షణ పొందిన మహిళలకు ఎస్‌బీఐ, ఎస్సీ, ఎస్టీ సంఘం ఆధ్వర్యంలో పే బ్యాక్ టు ది సొసైటీ కార్యక్రమంలో భాగంగా కుట్టుమిషన్లను ఉచితంగా పంపిణీ చేశారు. బ్యాంకులో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ మహిళలకు చీరలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రవి, ఉపాధ్యక్షుడు ప్రజ్యోత్‌కుమార్, సుదర్శన్, అజ్మీరా రమేశ్, ఎల్.రమేశ్, ప్రదీప్, రాథోడ్ అంబేద్కర్, అశోక్‌కుమార్, నాగేశ్వర్‌రావు, బాబు ధనావత్, బానోత్ రవికుమార్ పాల్గొన్నారు.

లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

పల్లకీసేవలో పాల్గొన్న గ్రామస్తులు

జక్రాన్‌పల్లి, ఫిబ్రవరి 21 : మండలంలోని కొలిప్యాక్‌లో ఉన్న ఆనందగిరి లక్ష్మీ నర్సింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా దీపారాధన, రక్షాబంధనం, అంకురార్పణం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం లక్ష్మీనర్సింహస్వామి ఉత్సవ విగ్రహానికి గ్రామంలోని హనుమాన్ ఆలయం నుంచి ప్రధానవీధుల గుండా పల్లకీ సేవ నిర్వహించారు. ఈనెల 26వ తేదీ వరకు ఉత్సవాలు కొనసాగుతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకుడు దండల మోహన్‌శర్మ, చైర్మన్ ప్రశాంత్, వైస్‌చైర్మన్ ముత్తెన్న, ఆలయ కమిటీ, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

‘బేటీ బచావో - బేటీ పడావో’పై అవగాహన

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి రసూల్ బీ

వర్ని, ఫిబ్రవరి 21 : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలకు బేటీ బచావో – బేటీ పడావో కార్యక్రమంపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి రసూల్ బీ హాజరై మాట్లాడారు. మహిళలకు సమాన హక్కులు కల్పించేదుకు, బాలికలకు ఉన్నత విద్యాభ్యాసం చేయించేందుకు కృషిచేయాలని సూచించారు. మహిళల సంరక్షణకు, వారి పురోగతికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బోధన్ సీడీపీవో జానకమ్మ, ఏపీఎం ప్రసాద్, పీహెచ్ఎన్‌వో కృష్ణవేణి, సూపర్‌వైజర్ సావిత్రి, వర్ని సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలి

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి నసీం సుల్తానా

ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి21: పట్టణంలోని జడ్పీ ఉన్నత బాలికల పాఠశాలలో బుధవారం టెన్త్ విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జి నసీం సుల్తానా, ఆర్మూర్ ఏసీపీ బస్వారెడ్డి హాజరై మాట్లాడారు. తెలిపారు. జడ్జి మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళికలు రూపొందించుకొని వాటి సాధనకు కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో స్థిరపడాలని అన్నారు. హెచ్‌ఎం వనజారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

మాట్లాడుతున్న ఎంపీ అర్వింద్

బాల్కొండ, ఫిబ్రవరి 21: ఈనెల 27న తలపెట్టిన కుమ్రం భీమ్ బస్సు యాత్రను విజయవంతం చేయాలని ఎంపీ ధర్మపురి అర్వింద్ సూచించారు. కుమ్రం భీమ్ రథయాత్ర సన్నాహక సమావేశం మండల కేంద్రంలో బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏలేటి మల్లికార్జున్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంపీ ధర్మపురి అర్వింద్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారి, నియోజకవర్గ ఇన్‌చార్జి మల్లికార్జున్‌రెడ్డి హాజరై మాట్లాడారు. ఎంపీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అవినీతి చిట్టా తనకు తెలుసన్నారు. కాంగ్రెస్ వాళ్లకు చేతనైతే పసుపు రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేసి వ్యాపారులకు స్థలం కేటాయించాలని అన్నారు. వేల్పూర్ మండల కేంద్రంలోని 35 ఎకరాల స్పైస్ బోర్డు స్థలాన్ని కేంద్ర పసుపు బోర్డుకు అప్పగించాలన్నారు.

కొలతల్లో తేడాలుంటే చర్యలు తప్పవు

ప్రజావేదికలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

మోర్తాడ్, ఫిబ్రవరి21: గ్రామాల్లో నిర్వహించే ఈజీఎస్ పనుల కొలతల్లో తేడాలుంటే చర్యలు తప్పవని డీఆర్డీవో సాయాగౌడ్ హెచ్చరించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎన్ఆర్ ఈజీఎస్ సోషల్ ఆడిట్‌ను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూలీల సంఖ్యను పెంచుతూ అందరికీ పని కల్పించాలని, ప్రణాళిక ప్రకారం పనులను పూర్తయ్యేలా చూడాలని, నర్సరీల నిర్వహణ తదితర అంశాల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు. మండలంలోని పది గ్రామాలకు గాను ఈజీఎస్‌లో రూ.3.30కోట్ల పనులకు సంబంధించి సామాజిక తనిఖీ నిర్వహించగా క్రీడాప్రాంగణాలకు సంబంధించిన కొలతల్లో తేడాలు వచ్చాయని, సంబంధిత సిబ్బందికి జరిమానా విధించామని అన్నారు. మస్టర్ల నిర్వహణలో లోపాలు లేకుండా చూడాలని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ శివలింగు శ్రీనివాస్, ఎంపీడీవో తిరుమల, ఎంపీవో శకుంతల, కార్యదర్శులు పాల్గొన్నారు.



ముల్లంగి(బి), బొంకన్‌పల్లి పరిధిలోని వేణుగోపాల స్వామి ఆలయంలో స్వామివారి కల్యాణోత్సవాలను బుధవారం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ వీరేందర్‌రావు దంపతులు రాధా వేణుగోపాల స్వామి ఉత్సవ విగ్రహాలను కల్యాణ మండపానికి తీసుకురాగా భక్తుల సమక్షంలో కల్యాణం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం రథోత్సవం, జాతర కొనసాగాయి. – మాక్లూర్, ఫిబ్రవరి 21

వివాహిత అదృశ్యం

బాల్కొండ, ఫిబ్రవరి 21: మండలంలోని కిసాన్‌నగర్‌కు చెందిన మడ్డ పద్మ అనే 44 ఏండ్ల వివాహిత అదృశ్యమైనట్లు ఎస్సై గోపి తెలిపారు. ఈనెల 12న ఉదయం ఇంటికి తాళం వేసి వెళ్లిన ఆమె ఇప్పటివరకు తిరిగి రాలేదని తెలిపారు. ఆమె భర్త కన్నయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

ఎడపల్లి, ఫిబ్రవరి 21: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌వో విద్య బుధవారం తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ.. మార్చి 3 నుంచి వారం రోజులపాటు పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఐదేండ్లలోపు పిల్లలకు తప్పకుండా పోలియోచుక్కలు వేయించాలని సిబ్బందిని కోరారు. మెడికల్ ఆఫీసర్ వినీత్‌రెడ్డి, ఏఎన్ఎం గంగామణి తదితరులు పాల్గొన్నారు.

పొగాకు దగ్ధం

రెంజల్, ఫిబ్రవరి21:కందకుర్తి గ్రామంలో దిలీప్ సోన్‌కాంబ్లే అనే రైతుకు చెందిన పొగాకు పాకకు బుధవారం నిప్పంటుకొని దగ్ధమైంది. రైతు పండించిన పొగాకును రంగు మార్చేందుకు ఏర్పాటు చేసిన గుడారంలో సుతిలీ దారం తెగిపోయి గుంతలో పడి నిప్పు అంటుకుంది. సూమారు 1500 వరుసల డోరీలు కాలి బూడిదైనట్లు రైతు తెలిపారు. సుమారు రూ. 2లక్షల వరకు నష్టం వాటిల్లిందని కంట తడి పెట్టుకున్నాడు. ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరాడు.

భార్యతో గొడవపడి ఒకరి ఆత్మహత్య

మాక్లూర్, ఫిబ్రవరి21: మాక్లూర్‌కు చెందిన సయ్యద్ మోబిన్(46)చెరువులో పడి మృతి చెందినట్లు ఎస్సై సుధీర్‌రావు తెలిపారు. ఎస్సై కథనం మేరకు.. మోబిన్ ఇటుక బట్టీ వ్యాపారం చేస్తాడు. మంగళవారం ఉదయం భార్యతో గొడవపడి ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. రాత్రి వరకు తిరిగి రాలేదు. కుమారుడు ఇస్మాయిల్ ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. బుధవారం ఉదయం చింతల చెరువులో మృతదేహం లభ్యమైంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఘనంగా మాతృభాషా దినోత్సవం

సారంగాపూర్, ఫిబ్రవరి 21 : మండలంలోని గుండారం పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. చదువులో ప్రతిభ చూపిన, పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. తెలుగు ఉపాధ్యాయులు డాక్టర్ కాసర్ల నరేశ్‌రావు, డాక్టర్ వారె దస్తగిరిని అభినందించారు. కార్యక్రమంలో తెలుగు, మరాఠీ, ఉర్దూ మాతృభాషలు విద్యార్థులు వారి సంప్రదాయ వేషధారణతో అలరించారు.

సంక్షిప్తంగా..

- సుభాష్‌నగర్, ఫిబ్రవరి 21 : నగరంలోని పాత కలెక్టర్ మైదానంలో పద్మశ్రీ గరికపాటి నర్సింహారావు ప్రవచనం ఈనెల 24న సాయంత్రం 5 గంటలకు ఏర్పాటు చేసినట్లు అర్వింద్ ధర్మపురి ఫౌండేషన్ నిర్వాహకులు బుధవారం తెలిపారు. ప్రముఖ ఆధ్యాత్మిక గాయకుడు కె.మిథల్‌తోపాటు ఎంపీ అర్వింద్ తదితరులు హాజరవుతారని, భక్తులు పెద్దసంఖ్యలో తరలిరావాలని కోరారు.
- రుద్రూర్, ఫిబ్రవరి 21 : మండలంలోని చిక్కడ్‌పల్లిలో అయోధ్య రాముని ప్రసాదాన్ని బీజేపీ నాయకులు బుధవారం ఇంటింటికీ పంపిణీ చేశారు. ప్రతి ఇంటికీ ప్రసాదం అందాలన్న ఉద్దేశ్యంతో పంపిణీ చేసినట్లు వారు తెలిపారు.
- జక్రాన్‌పల్లి, ఫిబ్రవరి 21 : వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా యాక్షన్ ప్లాన్ తయారుచేసుకోవాలని ఎంపీవో యూసుఫ్‌ఖాన్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో గ్రామపంచాయతీ కార్యదర్శులతో బుధవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. పూర్తిస్థాయిలో ఇంటి పన్ను వసూలు చేయాలని, వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు.
- మోస్రా (చందూర్), ఫిబ్రవరి 21 : మోస్రా జీపీ కార్యాలయాన్ని బోధన్ డీఎల్పీవో సాయిబాబా బుధవారం తనిఖీ చేశారు. కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని సూచించారు. డీఎల్పీవోను పంచాయతీ కార్యదర్శి ప్రేంకుమార్ సన్మానించారు.
- కోటగిరి, ఫిబ్రవరి 21 : నిరుపేదలు నిర్మించుకున్న డబుల్ బెడ్‌రూం ఇండ్లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలని సీపీఐ నియోజకవర్గ ఇన్‌చార్జి దుబాస్ రాములు అన్నారు. మండలకేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంట్రాక్టర్ కొంతడబ్బును లబ్ధిదారులకు ఇవ్వలేదని, దీనిపై విచారణ చేపట్టాలని కోరారు.
- చందూర్, ఫిబ్రవరి 21 : చందూర్ ఎంపీడీవో నీలావతి బదిలీ కావడంతో ఎంపీపీ లావణ్యారాంరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దశాగౌడ్, ఎంపీటీసీ శ్యాంరావు, ఎంపీవో తారాచంద్, ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కారోబార్లు, సిబ్బంది పాల్గొన్నారు.
- ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి21: మసీదుల వద్ద సౌకర్యాలు కల్పించాలని కోరుతూ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రాజుకు బుధవారం ఎంఐఎం నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. వీధిలైట్లు, తాగునీటి సౌకర్యాలు కల్పించాలని కోరారు.
- ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి21: స్థానిక నూతన ఏసీపీ బస్వారెడ్డిని సామాజిక సేవకుడు పట్వారి తులసి బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.
- ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి21: కొత్త మీ సేవా కేంద్రాల ఏర్పాటుకు అనుమతి ఇవ్వవద్దని కోరుతూ బుధవారం ఆర్మూర్ ఆర్డీవో వినోద్ కుమార్‌కు మీ సేవాకేంద్రాల నిర్వాహకులు వినతిపత్రాన్ని అందజేశారు. తమకు రోజుకు రూ.రెండు వేలు కూడా కమీషన్ రావడం లేదని పేర్కొన్నారు. కొత్తగా మీ సేవా సెంటర్లు ఏర్పాటు చేయాలని కోరుతూ కొందరు తహసీల్దార్‌కు దరఖాస్తులు చేసుకున్నారని పేర్కొన్నారు.
- మాక్లూర్, ఫిబ్రవరి 21: అమ్రాద్‌లో ఎస్‌బీఐ గ్రామీణ స్వయం ఉపాధి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం పాడి పరిశ్రమపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. డాక్టర్లు కిరణ్ దేశ్‌పాండే, మన్మంత్‌రెడ్డి మాట్లాడారు. గేదెల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఎస్‌బీఐ సంస్థ అతిథి కె.రామకృష్ణ, (కోఆర్డినేటర్) జేఆర్‌పీ సాయికృష్ణ పాల్గొన్నారు.
- మాక్లూర్, ఫిబ్రవరి21: మదన్‌పల్లి గ్రామంలో బుధవారం పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని టాస్క్‌ఫోర్స్ సీఐ అజయ్‌బాబు పట్టుకొని మాక్లూర్ పోలీసులకు అప్పగించినట్లు ఎస్సై సుధీర్‌రావు తెలిపారు. వారి వద్ద నుంచి రూ.8270 నగదు, 9 సెల్‌ఫోన్లు, మూడు బైకులు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఐదుగురు జూదరులు పరారీలో ఉన్నారని, ఎనిమిది మందిపై కేసు నమోదు చేశామని ఎస్సై పేర్కొన్నారు.
- నందిపేట్, ఫిబ్రవరి 21: మండలంలోని చౌడమ్మ కొండూర్, ఆంధ్రనగర్ గ్రామాల్లోని మసీదుల నిర్మాణానికి మంజూరైన నిధులకు సంబంధించిన చెక్కులను బుధవారం అందజేశారు. ప్రభుత్వం వక్ఫ్‌బోర్డు ద్వారా నిధులను మంజూరు చేసింది. ఈ మేరకు చెక్కులను మైనార్టీ కమిటీ మండల అధ్యక్షుడు ఖలీమ్ మహ్మద్, మండల కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ హుస్సేన్ చేతుల మీదుగా మసీదుల నిర్వాహకులకు అందజేశారు. నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్‌రావును సన్మానించారు.
- వేల్పూర్, ఫిబ్రవరి 21: అసెంబ్లీలో కులగణన బిల్లును ఆమోదించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ జాన్కంపేట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జెమ్స్ గంగారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం క్షీరాభిషేకం చేశారు. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.
- ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి21: మండలంలోని గోవింద్‌పేట్ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో వ్యాధి నిరోధక టీకాల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం డాక్టర్ మానస పరిశీలించారు. మార్చి 3,4,5 తేదీల్లో నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని 0 నుంచి 5 ఏండ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు జక్కుల మోహన్, శ్యామల, రాణి, గణేశ్, కవిత, విజయ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వీడ్కోలు

కమ్మర్‌పల్లి, ఫిబ్రవరి 21: స్థానిక శ్రీభాషిత జూనియర్ కళాశాలలో బుధవారం ద్వితీయ సంవత్సర విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. కమ్మర్‌పల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, కళాశాల డైరెక్టర్ సుంకెట రవి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ప్రిన్సిపాల్ రాజశేఖర్, కళాశాల డైరెక్టర్లు సంజీవ్, సంతోష్, లెక్చరర్లు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లిలో నృత్యాలు చేస్తున్న శ్రీభాషిత కళాశాల విద్యార్థినులు

ఆదర్శ కళాశాలలో..

రెంజల్, ఫిబ్రవరి 21:స్థానిక ఆదర్శ కళాశాలలో మధ్యాహ్నం వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. సెకండియర్ విద్యార్థులకు మొదటి సంవత్సరం విద్యార్థులు వీడ్కోలు పలికారు. విద్యార్థినులు నృత్యాలు చేశారు. ప్రిన్సిపాల్ బలరాం, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

రెంజల్‌లో డాన్సులు చేస్తున్న కళాశాల విద్యార్థినులు

నేడు విగ్రహ ప్రతిష్ఠాపన

రెంజల్, ఫిబ్రవరి 21: బాగేపల్లి గ్రామంలో సుమారు నిర్మించిన అభీష్ట సీతారామ చంద్ర స్వామి, హనుమాన్, శివపంచాయతన, నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠాపనోత్సవాలు గురువారం నుంచి నిర్వహించనున్నారు. గురువారం ఉదయం 7 గంటలకు హంపీ పీఠాధిపతి విద్యారణ్య భారతి స్వామి, పిట్ల కష్ణమహరాజ్ ఆధ్వర్యంలో సీతారామ చంద్ర విగ్రహ ప్రతిష్ఠాపన నిర్వహించనున్నారు. కార్యక్రమానికి ఎమ్మెల్యేలు ధన్‌పాల్ సూర్య నారాయణ గుప్తా, సుదర్శన్‌రెడ్డి, బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ హాజరుకానున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులకు అన్నదానం చేస్తామని తెలిపారు.